# స్వర్ణగిరిలో స్వామి వారి నిత్య కళ్యానమహోత్సవం



భువనగిరి మేజర్‌న్యూస్ః స్వర్ణగిరి శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మణిమయ వజ్ర శోభిత స్వర్ణ ఆభరణాలతో సుగంధ పుష్పమాలతో అలంకరించి శ్రీవారి వైభోత్సవ మండపం నందు కొలువు తీర్చి శ్రీ స్వామి వారి నిత్య కళ్యానమహోత్సవాన్ని అర్చకస్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి అనంద పరవశులైనారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 10, సెప్టెంబర్ 2024 పేజీలు - 8


# అక్రమార్కుల పై చర్యలు తీసుకోండి







**నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ జిల్లా కేంద్రంలో 59 జీవో అడ్డుపెట్టుకొని కోట్ల రూపాయలు విలువగల ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న జర్నలిస్టులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నల్గొండ జిల్లా జర్నలిస్ట్ యూనియన్, టియుడబ్ల్యూజె-ఐజెయు కమిటీ కోరింది. సోమవారం నల్గొండ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి. ప్రభాకర్‌రెడ్డి జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, ఐజెయు నాయకులు దోసపాటి సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు దోటి శ్రీనివాస్, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్ట రామకృష్ణ, నల్గొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు.

అక్రమాలకు పాల్పడ్డ 8 మంది జర్నలిస్టుల లిస్ట్

1. జిల్లెపల్లి దత్తురెడ్డి, ఈనాడు పత్రిక బ్యూరో ఛీఫ్, నల్గొండ జిల్లా (తన బినామీ బడా బిల్డర్ మామిళ్ల రామంజన్ రెడ్డి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు)
2. మర్రి మహేందర్ రెడ్డి, నమస్తే తెలంగాణ పత్ర క బ్యూరో ఛీఫ్, నల్గొండ జిల్లా
3. బూర రాములు, టిన్యూస్ స్టాఫ్ రిపోర్టర్, నల్గొండ జిల్లా
4. మప్పు రేవన్ రెడ్డి, టివి9 స్టాఫ్ రిపోర్టర్, నల్గొండ జిల్లా
5. నారబోయిన క్రాంతి, క్రాంతి పోస్ట్ యూట్యూబ్ ఛానల్ అధినేత
6. బోయపల్లి రమేష్, ఆర్‌టివి స్టాఫ్ రిపోర్టర్, నల్గొండ జిల్లా
7. మారబోయిన మధుసూధన్, నాటి ఆంధ్రజ్యోతి దినపత్రిక బ్యూరో ఛీఫ్ (ప్రస్తుతం తెలంగాణ డిప్యూటి సీఎం బట్టి విక్రమార్క పిఆర్‌వో)
8. పసుపులేటి కిరణ్ కుమార్, వెలుగు దినపత్రిక బ్యూరో ఛీఫ్, నల్గొండ జిల్లా

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలి

## నల్గొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి





**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ముందుగా ప్రజాకవి కాలోజి నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచనలు చేస్తూ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పెండింగ్లో ఉంచవద్దని సూచించారు. సోమవారం నాటి ఫిర్యాదులలో ఎక్కువగా వ్యక్తిగత సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయన్నారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, డిఆర్‌డిఓత శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

# నాగార్జునసాగర్‌కు వస్తున్న వరద నీరు

## 12 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల

నాగార్జునసాగర్ మేజర్ న్యూస్ః కృష్ణానది పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలు పడుతుండడంతో నాగార్జునసాగర్ జలాశయం పైభాంగంలోరి ప్రాజెక్టులన్ని పూర్తిస్థాయిలో నిండుకొని క్రస్ట్‌గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో నాగార్జునసాగర్ డ్యాం 12 క్రస్ట్ గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం 590 అడుగులకు గాను ప్రస్తుతం 588.30 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయినీటి సామర్థ్యం 312 టిఎంసిలకు గాను ప్రస్తుతం 306.9878 టిఎంసిలుగా నమోదైయింది. ప్రస్తుతం ప్రధాన క్ర స్ట్‌గేట్ల ద్వారా 12 గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి 95064 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం కుడి కాలువ ద్వారా 8529 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాలువ ద్వారా 2210 క్యూసెక్కుల నీటిని. ప్రధాన జల విద్యుత్ కేంద్రాల ద్వారా 2967 క్యూసెక్కుల నీటిని, ఎస్ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తం అవుట్‌ఫ్లో 1,37,270 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది. కాగా ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నుండి నాగార్జునసాగర్ జలశయానికి ఒక 1,37,270 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది. కాగా ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నుండి నాగార్జున సాగర్ జలాశయానికి 1,57,798 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది అని ఎన్ఎస్‌పి అధికారులు తెలిపారు.



# గ్రీవెన్స్‌డేలో ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ



**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తన సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఏదైనా భూ సమస్యలు, ఫైనాన్స్ సమస్యలు ఉంటే చట్టపరంగా చూసు కోవాలన్నారు. ఈ రోజు వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యలపైన ఫిర్యాదు రావడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న హోంగార్డ్‌ల సంక్షేమ కొరకు పోలీస్‌శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఎస్పీ తెలిపారు. 26 మంది హోంగార్డ్‌ల పిల్లలు చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మెరిట్ స్కాలర్‌షిప్, పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, యస్‌డి డిఎస్పీ రమేష్, ఏఆర్‌డిఎస్పీ శ్రీనివాసులు, హోంగార్డ్ ఆర్ఐ నరేష్, హోంగార్డ్ పాల్గొన్నారు.

# యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక





శాలిగౌరారం మేజర్ న్యూస్ః యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నకిరేకల్‌లో సంఘ సమావేశంలో శాలిగౌరారం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా రాగి రాకేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కడేరు రవికుమార్, ఉపాధ్యాక్షులుగా చింతిరాల పురుషోత్తం, మన్నే దేవయాని కోశాధికారిగా చినేని కిషోర్, మహిళా కన్వీనర్‌గా మానస కార్యదర్శులుగా మల్లేష్, భారత్, లింగయ్య, వనజాత, ముజీబ్‌ఖాన్, పద్మలత లను ఎన్నుకున్నారు. ఎన్నికల అనంతరం జరిగిన సమావేశంలో అధ్యక్షులు రాగి రాకేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న టిఎస్‌యుటిఎఫ్‌ను బలోపేతం చేయాలని, విద్యారంగ సమస్యలపై అలుపెరుగుని పోరాటం చేస్తున్న టిఎస్‌యుటిఎఫ్‌ను బలోపేతం చేయాలని, నూతన పెన్షన్ విధానం(సిపిఎస్) ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండిగ్లో ఉన్న డిఎలను తక్షణమే విడుదల చేయాలని, మోడల్ స్కూల్, కేజీబివీలలో కూడా తక్షణమే బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించాలని అన్నారు. జి.వో 317 ద్వారా స్థానిక కోల్పోయిన ఉపాధ్యాయులను వెంట నే స్థానిక జిల్లాలకు పంపాలని, ప్రాథమిక విద్య బలోపేతానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, కార్యదర్శి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఆశావర్కర్‌లకు 26 వేలు ఇవ్వాలి

## లక్ష్మి నారాయణ

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఆశా వర్కర్లను కేంద్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని అప్పటివరకు 26వేల కనీస వేతనాలు ఇవ్వాలని, పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లాలో ఆశాలకు వేస్తున్న బీఎల్ఓ డ్యూటీలను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మరియు డిఎంహెచ్ఓ ఆఫీస్ సూపరిండెంట్ లకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం స్కీం లో భాగంగా దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశా వర్కర్లు వైద్య ఆరోగ్యశాఖలో ప్రజలకు అనేక రకాల వైద్య సేవలు అందిస్తున్నారని కానీ వీరికి మాత్రం కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 45,46 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులను అమలు చేయాలని,ఎన్ హెచ్ ఎం ను ప్రభుత్వ ఆరోగ్య శాఖగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల కు బి ఎల్ వో డ్యూటీ ల నుండి మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఇప్పటికే అనేక రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశలకు ఈ పనులు పక్కకు పెట్టి బిఎల్ ఓ లుగా డ్యూటీ వేయడం తగదని అన్నారు. అనేక ప్రాంతాల్లో విష జ్వరాలు వర్షాల వల్ల ప్రజలు అనారోగ్యానికి గురై తీవ్రమైన ఇబ్బందుల్లో ఉంటే ఆ పనులు చేయించకుండా బిఎల్ఓ డ్యూటీలు వేసి ఆశాలను ఇబ్బంది పెట్టడం సరికాదని విమర్శించారు. వెంటనే బిఎల్ఓ డ్యూటీ లో రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, యూనియన్ జిల్లా నాయకులు టీ పార్వతమ్మ, ఎన్ పూలమ్మ, చింత వజ్రమ్మ, సుజాత, ప్రేమలత వీరభద్రమ్మ అనురాధ షమీమ్ గోపిక శోభారాణి, సిహెచ్ జానకి తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా గణనాధుని శోభాయాత్ర



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో విఐపి ఫ్రెండ్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ త్రీరాత్రోత్సవాలలో భాగంగా సోమ వారము గణనాథుని శోభాయాత్ర కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేక రథంపై మేళతాళ మృగంధ వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా స్వామివారి ఊరేగింపు కార్యక్రమాన్ని నగర పురవీధుల గుండా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్, పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భారత లవ కుమార్, కాంగ్రెస్ నాయకులు తడక గౌరీ శంకర్ హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విఐపి ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పాలాది సాయికిరణ్, ఉపాధ్యక్షులు కోటగిరి నవ సంతోష్, ముదిగొండ భాను ప్రకాష్, ప్రధాన కార్యదర్శి వనం భగత్, కోశాధికారి చెరుకు శ్రీకాంత్, సహాయ కార్యదర్శి కర్నాటి శివబాను, గౌరవ అధ్యక్షులు కర్నాటి గణేష్ గంజి భరత్, అంబటి సాయినాథ్, గంజి నరేందర్ సురపల్లి జగదీష్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ కమిషనర్‌కు అభినందనలు తెలిపిన ఏ.ఏ.ఖాను



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సయ్యద్ ముసాబ్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్, నల్గొండకి రాజస్థాన్‌లోని జైపూర్‌లో సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తరపున రాజస్థాన్ ముఖ్యమంత్రి, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అవార్డుతో సత్కరించారు. అవార్డు అందుకున్న సందర్భంగా, నల్గొండ రాజకీయ, సామాజిక నాయకుల ప్రతినిధి బృందం, డాక్టర్ ఎ.ఎ. ఖాన్ రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్, గౌరవ అధ్యక్షులు టిఎస్ మెసా, కాంగ్రెస్ పార్టీ నాయకులు. ముహమ్మద్ ఇంతియాజ్ అలీ మాజీ కౌన్సిలర్, ముహమ్మద్ ఇంతియాజ్ హుస్సేన్ ప్రతినిధి, ముహమ్మద్ షరీఫ్ (నేషనల్) డాక్టర్ ఎజాజ్ అన్సారీ హజ్ హౌస్ ముతవల్లి, మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని సయ్యద్ మసాబ్ అహ్మద్ నల్గొండ మున్సిపల్ కమిషనర్‌ను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. మరియు వారికి సత్కరిస్తు గుల్పోషి, శాలువను ధరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రతినిధి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఏ.యస్.ఓను అభినందనలు తెలిపిన కట్టెల శివ కుమార్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ నల్గొండ జిల్లా తాలూకా ఏఎస్‌డబ్ల్యూఓగా బాధ్యతలు చేపట్టిన చిలుకూరి వెంకటేశంని ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ ఏఎస్‌డబ్ల్యూఓ నల్గొండ డివిజన్ వారిని కోరుతూ పరిధిలో ఉన్న సంక్షేమ బాలుర బాలికల స్కూలు మరియు కాలేజ్ హాస్టల్ విద్యార్థులు సమస్యలు పరిష్కరించే విధంగా మరియు వార్డెన్లు మెనూ ప్రకారం భోజనం పెట్టే విధంగా చూడాలని విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని తెలిపారు సంగం నాయకులు జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న నియోజకవర్గం అధ్యక్షులు పగడాల శివతేజ సుధీర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# 16వ ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ అరవింద్‌కు మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ వినతి పత్రం



భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర జ్యోతిబాపూలే ప్రజాభవనంలో 16వ ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ అరవింద్ సమక్షంలో 16వ ఫైనాన్స్ కమీషన్ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ వినతి పత్రంను అందజేసారు. ఈ సందర్భంగా మాటలాడుతు 13వ ఫైనాన్స్ కమీషన్ తీర్మానం ప్రకారం గ్రామ పంచాయితీలకు 50శాతం ,మండల పరిషత్‌లకు 30శాతం,జిల్లా పరిషత్‌లకు 20శాతం నిధులను కేటాయించాలని కోరారు. బిఆర్‌జిఎస్ నిధులను కూడ కేటాయించాలని కోరారు. మ్యాచింగ్ గ్రాంట్ నిధులను కూడ విడుదల చేయాలని కోరారు. పంచాయితిరాజ్ శాఖ ద్వారా అబివృద్ది పనులకు కేటాయించే నిధులకు 5లక్షల వరకు కేటాయించే పనులకు జీఎస్టీని 18శాతం నుండి జీరో శాతంనకు చేయాలని,జిల్లా పరిషత్‌లకు ఫైనాన్స్ కమీషన్ ఇచ్చే హెల్త్ గ్రాండ్ వర్క్‌సెలక్షన్ హక్కు జిల్లా పరిషత్‌లకే అని అన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయితి,మండల పరిషత్,జిల్లా పరిషత్‌లకు మౌళిక వసతుల కల్పన కోసం నిధులను కేటాయించాలని కోరారు.

# రాపోలు జయప్రకాశ్‌ను ఘనంగా సన్మానించిన ప్రమోద్ కుమార్



భువనగిరి మేజర్‌న్యూస్ఃబీసీ కమీషన్ మెంబర్‌గా నియమితులైన రాపోలు జయప్రకాశ్‌ను పీసీసీ ప్రదాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా హైద్రాబాద్‌లోని అయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ మెంబర్‌గా పదవి భాధ్యతలను చెపట్టిన సందర్బంగా పీసీసీ ప్రదాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ ఆద్వర్యంలో సన్మానించి మాటలాడుతు బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి అని,రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ గుర్తించి పదవిని ఇవ్వడం చాలా సంతోషం అని అన్నారు. కింది స్దాయి నుండి బీసీ సమస్యలను తెలిసిన వ్యక్తి అని,అదేవిదంగా నిరంజన్‌ను చైర్మన్ గా నియమించడం చాలా గొప్ప విషయం అని తెల్పారు. కాంగ్రేస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు బీసీలకు తగిన న్యాయం చేస్తున్నారని తెల్పారు. రాహుల్ గాంధీ చెపట్టిన 'జోడో యాత్ర'సందర్బంగా బీసీల కులగణను చేపడుతామని ఇచ్చిన మాట మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రావు,పడిగెల ప్రదీప్,ఎలిమినేటి కృష్ణారెడ్డి,ఎడుమేకల మహేష్,వడిచెర్ల శరత్,హరి రాజు తదితరులు పాల్గోన్నారు.

## డిసిఎం డ్రైవర్ నిర్లక్ష్యంతో ఇద్దరు మృతి, ఒకరికి గాయాలు



దామరచర్ల మేజర్ న్యూస్ః ఆదివారం నాడు అద్దంకి-నార్కట్‌పల్లి హైవేపైన టాటా నెట్‌వర్క్ జాయింట్ చేస్తున్న ఇద్దరిని డీసీఎం వాహనం ఢీ కొనడంతో ఇద్దరు అక్కడి కక్కడే మృతి చెందగా ఒకరికి తీవ్ర గాయాలయవడంతో ఆసుపత్రిలో చేర్చారు. మృతిచెందిన వారిని దేవరకొండ మండలం కొండభీమనపల్లి గ్రామానికి చెందిన పంబాల ఆదిత్య తండ్రి రమాకృష్ణకాగా, మరోవ్యక్తి దేవరకొండకు చెందిన మహమ్మద్ రిజ్వాన్‌గా పోలీసులు గుర్తించారు. అదేవిధంగా ఎర్ర జాషువాకు గాయాలు కాగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుడు పంబాల ఆదిత్య తండ్రి రామకృష్ణ ఫిర్యాదు మేరకు వాడపల్లి ఎస్సై ఇ. రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రానికి 90వేలు విరాళం



పాలకవీడు మేజర్ న్యూస్ః మండల పరిధిలోని గుడుగుంట్లపాలెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 2కు గ్రామానికి చెందిన పలువురు పిల్లలకు కావాల్సిన వస్తువులు కొనేందుకు, అభివృద్ధి పనులకు విరాళంగా 90 వేల రూపాయలను అంగన్వాడీ టీచర్ కలమ్మకు నగదు రూపంలో అందించారు. వారిలో గోపు బాలకృష్ణ వారి అమ్మమ్మ అయిన యారెడ్ల కమలమ్మ జ్ఞాపకార్థంగా 50 వేల రూపాయలను, పుట్లూరు నాగిరెడ్డి 30 వేల రూపాయలను, కిష్టపాటి లింగారెడ్డి 10 వేల రూపాలయలను అందించారు. కాగా విరాళాలు సేకరించి అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేస్తున్న టీచర్‌ను పలువురు అభినందించారు.

## నిరుపేద కుటుంబానికి అండగా శ్రీ మాతృ సేవా సమితి

బీబీనగర్, మేజర్,న్యూస్ః మండలంలోని వెంకిర్యాల గ్రామంలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు టంగుటూరి గణేష్ తండ్రి టంగుటూరి కిష్ణయ్య ఇటీవల మృతి చెందారు.సోమవారం కిష్ణయ్య దశదిన కర్మకు 50 కేజీల బియ్యం శ్రీ మాతృ సేవా సమితి అధ్యక్షులు తలారి మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,చింతల మహిపాల్ రెడ్డి, జంగయ్య, అనిల్, టంగుటూరి శివ,కాశి విశ్వనథ్,మార్త మహేందర్, రాజు,`శ్రీనివాస్, అరిగి లింగం, భాస్కర్, శ్రీరామ్,శ్రీరాములు, ఎల్లేష్ గౌడ్,వెంకటేష్,చింతల సురేందర్, కుమార్, లక్ష్మీనారాయణ, పెంటయ్య, భాను,నరేష్,రాజు,విజయ్,అశోక్ పాల్గొన్నారు.

## అంగన్వాఢీ కేంద్రంలో చిన్నారులకు కథలు చదివి వినిపించిన టీచర్ బాగ్య

భువనగిరి, మేజర్‌న్యూస్ : మండల పరిదిలోని చందుపట్ల గ్రామములో అంగన్వాఢీ కేంద్రంలో పోషన్ మహలో భాగంగా చిన్నారులకు అంగన్వాఢీ టీచర్ కథలను చదివి వినిపించారు.అదేవిదంగా తక్కువ బరువు ఉన్న చిన్నారులకు బాలామృతం గురించి అవగాహన కల్పించారు.అనంతరం కాళోజీ చిత్ర పటానికి గ్రామ పంచాయితి సెక్రటరి పూలమాల వేసి నివాళ్ళులు అర్పించారు.

## నూతన తహసిల్దార్ దాచ శ్రీనివాస్‌కు ఆర్యవైశ్యుల సన్మానం

గుండాల మేజర్ న్యూస్ః మండల కేంద్రానికి చెందిన దాచ శ్రీనివాస్ పదోన్నతి పొందిన సందర్భంగా ఆదివారం నాడు గుండాల పట్టణ ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాస్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యుల అధ్యక్షుడు బజ్జూరి నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో మారుమూల ప్రాంతం అయిన గుండాల మండల కేంద్రంలో ఉన్నత చదువులు చదివి అంచెలంచెలుగా ఉన్నత స్థాయిలో ఎదిగి కోరుకున్న స్థానాన్ని చేరుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం తరుపున చిన్న సత్కారం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యుల గట్టు సత్యనారాయణ, కొత్త రమేష్, భువనగిరి మల్లేష్, తాడిశెట్టి లింగయ్య, బుక్కా యాదగిరి, సుధాకర్, కొత్త గణేష్ బుక్కా బాలలింగం, తాడిశెట్టి లింగమూర్తి, శ్యామ్ శెట్టి శ్రీనివాస్ సతీష్ బుక్క చందు కొత్త సంతు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం నిర్వహించిన ఆరేపల్లి రాము దంపతులు

భువనగిరి మేజర్‌న్యూస్ఃవినాయక చవిత నవరాత్రుల సందర్భంగా భువనగిరి పట్టణంలోని శివా యూత్ అసోసియోషన్ ఆద్వర్యంలో నెలకొల్పబడిన గణనాధుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమమును ఆరేపల్లి రాములు దంపతులు నిర్వహించారు.

## తెలంగాణ అస్తిత్వంపై ఆంద్రోళ్ల పెత్తనం పై కలం ఎక్కుపెట్టిన కాళోజీ

మోత్కూర్ మేజర్‌న్యూస్ః'నా గొడవ'రచనతో తెలంగాణలో అనేక ఉద్యమాలకు ప్రాణం పోసినారు కాళోజీ.తెలంగాణ అస్తిత్వంపై ఆంద్రోళ్ల పెత్తనం పై కలం ఎక్కుపెట్టిన ఉద్యమాల కాలేజీ కాళోజీ అని తెలంగాణ గ్రంధాలయ వేదిక రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కోమటి మత్స్యగిరి అన్నారు.ఈ సందర్బంగా సోమవారం కళోజీ జయంతి సందర్బంగా స్దానిక శాఖ గ్రంధాలయంలో అయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు.నేటి తరానికి కాళోజి జీవిత చరిత్ర తెలియాల్సిన అవసరం ఎంతైన ఉన్నదని తెల్పారు.కాళోజీ జయంతిని తెలంగాణ బాషా దినోత్సవంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని తెల్పారు.ఈ కార్యక్రమములో కాళోజీ అభిమానులు బయ్యాని రాజు,గ్రంధాలయ ఇంచార్జ్ యిలకమర్రి బాబు,చారి,కోమటి జనార్దన్ తదితరులు పాల్గోన్నారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు

రాజాపేట మేజర్ న్యూస్ః రాజాపేట పట్టణ కేంద్రంలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో నవరాత్రి ఉత్సవాల విఘ్నేశ్వరునికి సోమవారం గరికమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంత్రోచ్చారణాలు చేయగా జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షులు ఉప్పల రమేష్ , స్వప్న దంపతులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుడమ సత్యనారాయణ, ఉప్పల శ్రీనివాసులు, పెద్ది సంతోష్, నంగునూరు జగదాంబ, చిన్నం సుజాత, తదితరులు పాల్గొన్నారు. పూజల అనంతరం తీర్థప్రసాద వితరణ ఆశీర్వచన కార్యక్రమం జరిగింది.

## ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం

నాంపల్లి మేజర్ న్యూస్ః నాంపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వవిద్యార్థి, రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ వీరమల్లు వాసుదేవులు తన జన్మదినోత్సవమైన సెప్టెంబర్ 5ను పురస్కరించుకొని తాను చదువుకున్న పాఠశాల అయిన జిల్లా పరిషత్ ఉన్నత నాంపల్లిలో పనిచేస్తున్న తన స్వగ్రామమైన పెద్దాపురం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తను చదువుకున్న పాఠశాల, తన ఊరును నేను ఎన్నడు మర్చిపోనని తనకు 80 సంవత్సరాల వయసులో ఉన్న ఈ పాఠశాల పట్ల మమకారంతో గురువులను సన్మానించానని గర్వంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు మాట్లాడుతూ తాను చదివిన పాఠశాల పట్ల ఇప్పటికీ గౌరవం ఉండటం చాలా సంతోషమని అన్నారు. ఈ కార్యక్రంమలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు అజయ్ కుమార్, పసునూరు ప్రధానోపాధ్యాయులు, మల్లికార్జున రావు, ముష్టిపల్లి హెడ్మాస్టర్మునగాల శ్రీనివాస రావు, ముష్టిపల్లి హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు దామోదర చారి సీనియర్ జర్నలిస్ట్, ప్రెస్ క్లబ్ చైర్మన్ గురుపాదం, ఉపాధ్యాయులు విద్యార్ధులు పాల్గొన్నారు.

## ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా సిల్వేరు బాలరాజు గౌడ్

రాజాపేట మేజర్ న్యూస్ః రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నమిల గ్రామానికి చెందిన సిల్వేరు బాలరాజుగౌడ్‌ను ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీలో డైరెక్టర్లుగా నియమించారు. సోమవారం ఏపీసి సెక్రటరీ రఘునందన్ రావు ఆలేరు మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నామినేటెడ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బాలరాజ్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరిం చిన ప్రభుత్వ విప్ ఆలేరు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మందడి అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు

భువనగిరి మేజర్‌న్యూస్ఃరాజ్యసభ సభ్యులు మందడి అనిల్ కుమార్ జన్మదినం సందర్భంగా భువనగిరి బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్ ఆద్వర్యంలో అయన నివాసంలో కలసి జన్మదిన శూభాకాంక్షలు తెల్పారు.ఈ జన్మదిన కార్యక్రమములో మాజీ ఎంపిపి తోటకూర వెంకటేష్ యాదవ్,డిసిసి ప్రదాన కార్యదర్శి నుచ్చు నాగయ్య,చిమలకొండూరు గ్రామశాఖ కాంగ్రేస్ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## ఆలేరు మార్కెట్ కమీటి చైర్మన్‌గా ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిదిలోని తిరుమలపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డిని ఆలేరు మార్కెట్ కమీటి చైర్మన్‌గా నియమితులైనారు. ఐనాల మహేందర్‌రెడ్డి గత 25సంవత్సరాలుగా స్వర్గీయ మాజీ మంత్రి పురుషోత్తంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు స్వర్గీయ గడ్డమీది సత్యనారాయణగౌడ్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తో కలసి ఎయ్‌ఎస్‌యుఐ, మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షులుగా పని చేసారు.ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి గ్రామ సర్పంచ్‌గా అనేక అబివృద్ది కార్యక్రమాలను నిర్వహించినారు.ఐనాల చైతన్యను చైర్మన్‌గా నియమించడం పట్ల ప్రముక న్యాయవాది పడాల శ్రీనివాస్ పటేల్‌తో పాటు పలువురు రాజకీయ నాయకులు శూభాకాంక్షలు తెల్పారు.ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ధన్యవాదంలు తెల్పారు.

## దావా వేయుటం గురించి

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి
దేవరకాండ గారి సన్నిదిలో
I.A. NO. 1892 of 2021
in
O.S No. 49 of 2021
Between:
చెన్నోజు జ్యోతి మరియు ఇతరులు (వాదులు)
మరియు
నారోజు వెంకటాచారి మరియు ఇతరులు – (ప్రతివాదులు)

To

D-2- నారోజు యాదగిరి చారి s/o Late నారోజు క్రిష్టయ్య వయసు 46 సం"వృత్తి వ్యవసాయం నివాసం ఇంటి, నెం.11 ముష్టిపల్లి గ్రామం, నాంపల్లి, మండలం Pin-508373

D-3 - శ్రీమతి గుండెబోయిన స్వాతి w/o క్రిష్ణయ్య వయస్సు 23 సం., వృత్తి గృహిణి నివాసం. ఇంటి నెం. 1-124 బండతిమ్మాపూర్ గ్రామం, నాంపల్లి మండలం, నల్లగొండ జిల్లా.

D-5 – నారోజు మంజు శ్రీ D/O యాదగిరిచారి వయస్సు : 23సం"వృత్తి-Nil నివాసము, ఇంటి నెం: 383/19 SP, Plot. No. 19 ఆదిత్యనగర్ కాలని ఫేస్ – 111. వి.ఎస్.ఆర్ ఇస్తరాకులకాలనీ ఎదురుగా గుర్రంగూడ, నాదర్‌గుల్ బాలాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా pin-501510

D-6 – దాసరి రాములు S/O ఇద్దయ్యా, వయస్సు : మేజర్, వృత్తి : వ్యాపారం, ముష్టిపల్లి గ్రామం, నాంపల్లి మండలం, నల్లగొండ జిల్లా. ఇందు మూలంగా సమస్త జనులకు తెలియ జేయునది ఏమనగా పైన తెలిపిన వాదులు మాపై బాగపంపకాలకోరకు దావా వేయటం జరిగినది. ఇట్టి దావా యొక్క హాజరుకై తేది 18-10-2024 నాడు ఉన్నది కావున మీరుకాని మీ తరుపున న్యాయవాది కాని సదరు తేది 18-10-2024 నాడు కోర్టు ముందు హజరై మీ మొక్క వాదనలు వినిపించగలరు. లేనియడల కోర్టు వారు మీ యొక్క గైర్హాజరులో ఉతర్వులు జారిచేయబడును. కోర్టు వారి ఉత్తర్వుల మేరకు.

ఇట్లు
*గులాం అంజద్ వాది తరుపు న్యాయవాది,*
దేవరకొండ
మొబైల్ నెంబర్. *9440423735*

ప్రతినెల మూలా నక్షత్రం నందు

సరస్వతి అమ్మవారి సన్నిధి యందు

## అక్షరాభ్యాసములు, కుంకుమార్చనలు జరుపబడును



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రముఖ క్షేత్రమైన యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య సన్నిధిలో పాత గుట్టకు వెళ్లే దారిలో షిరిడి సాయిబాబా ఆలయము నందు అభయ ఆంజనేయ సహిత నవగ్రహ దత్తాత్రేయ స్వామి రాహు, కేతు, నాగ దోష సహిత శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ప్రతిష్టాపన జరుపబడినది. ప్రతినెల మూలా నక్షత్రం నందు సరస్వతి అమ్మవారి సన్నిధి యందు అక్షరాభ్యాసములు, కుంకుమార్చనలు జరుపబడుచున్నవి. ఇట్టి అవకాశం భక్తులందరూ సద్వినియోగం చేసుకొని మీ పిల్లలందరికీ జ్ఞాన శక్తిని, మేధాశక్తిని అందించి మీ పిల్లలందరికీ సరస్వతి అనుగ్రహాన్ని, సకల విద్యలు ప్రసాదించాలని ప్రార్థిస్తూ మీరందరూ భాగస్వాములై ఆలయ అభివృద్ధికి సహకరించి ఈ మూలా నక్షత్రం రోజున మీ పిల్లలందరికీ అక్షరాభ్యాసములు చేయించగలరని మనవి అక్షరాభ్యాసములు చేయు ఈనెల 12వ తేదీ గురువారం ఉదయం 8:30 వరకు ఆలయ అర్చకులు ఆరుట్ల రాఘవాచార్యులను సంప్రదించండి.

## ఎమ్మెల్యే సాబ్ జర రోడ్లను పట్టించుకోనీ కనీసం మట్టి పోయించండి

- కనీసం పోవడానికి వీలులేని పరిస్థితి
- చెరువులను తలపిస్తున్న మట్టి రోడ్లు





మునుగోడు, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్యే సాబ్ జర మారోడ్లను పట్టించుకోనీ కనీసం మట్టి పోయించరూ అని మండలంలోని లక్ష్మీదేవి గూడెం, బట్లకాల్వ, ఎలగలగూడెం గ్రామస్తులు మొర పెట్టుకుంటున్నారు. కనీసం పోవడానికి వీలులేని పరిస్థితి ఉన్నదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మా గ్రామాలకు రోడ్ సౌకర్యం సరిగా లేక అల్లాడుతున్నమని వాపోతున్నారు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందగా పేరుకు నియోజక వర్గం అయినప్పటికీ సరిగా రోడ్ సౌకర్యం లేదని విమర్శిస్తున్నారు. నిత్యం మండల కేంద్రానికి వచ్చిపోయే వాహనదారులు నరకయాతన పడుతున్నట్లు చెబుతున్నారు. చెరువులను కుంట్లను తలపిస్తూ కనీసం బైక్ లపై వెళ్దామన్న భయ బ్రాంతులకు గురి అవుతున్నట్లు చెబుతున్నారు. మునుగోడు పోలీస్ స్టేషన్ పక్కన కొరటికల్ వెళ్లే మార్గమధ్యంలో వయా దుబ్బ గాలువ, లక్ష్మీదేవి గూడెం వెళ్లే రోడ్డు చాలా దారుణంగా మారి టూవీలర్, త్రీ వీలర్, ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ వాళ్ళు వెళ్ళలేని పరిస్థితి ఉన్నదని అవేదన చెందుతున్నారు. అదే విధంగా పేరుకు కొత్తగా గ్రామ పంచాయతీ అయిన ఎలగలగూడెం గ్రామస్తులకు కష్టాలు తప్పడం లేదని వాపోతున్నారు.ప్రతి రోజూ పడుతున్న వర్షాలకు ఉన్నా రోడ్ కాస్త గుంటలు పడి చెరువులను తలపిస్తున్నాయని విమర్శిస్తున్నారు. దీంతో ప్రతిరోజు ఇద్దరు నుంచి నలుగురు బైకుల మీద నుండి నిత్యం మండల కేంద్రానికి వచ్చి పోయే వాహనదారులు కింద పడడం జరుగుతుందని తెలుపుతున్నారు. బిటి రోడ్ దేవుడెరుగు కానీ వీలైనంత త్వరగా మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కనీసం మొరం మట్టి పోసి దుబ్బ కాల్వ, బట్లకాల్వ, లక్ష్మీదేవి గూడెం, ఎలగలగూడెం గ్రామాల ప్రజలు అవేదనను పట్టించుకోని గ్రామస్తుల ఇబ్బందులను తొలగించాలని వేడుకుంటున్నారు.

## కల్వలపల్లిలో బెల్ట్ షాపుల నిర్మూలనకు అవగాహన సదస్సు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కల్వలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి బెల్ట్ షాపుల నిర్మూలనకు గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా బెల్ట్ షాప్‌లు నడిపి గ్రామ అభివృద్ధిని దూరం చేయకూడదు అన్నారు.బెల్ట్ షాప్ లను నిర్మూలించిన మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గ్రామాలకు 10 లక్షలు రూపాయల నిధులను మంజూరు చేస్తున్నారన్నారు. దీంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కావున గ్రామాలలో బెల్టు షాపుల ద్వారా మద్యం అమ్మకూడదన్నారు.అమ్మితే గ్రామస్తులు స్వచ్ఛంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని పిలుపు నిచ్చారు. బెల్ట్ షాప్‌లను నిర్మూలించి ఎమ్మెల్యే చేత ఘన సన్మానం పొందాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎంపీపీ పొలగోని సత్యం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, కొంపల్లి తాజా మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు, పాలకూరి యాదయ్య, పుట్ట శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు బెల్లి పూర్ణ యాదవ్, పి.నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

## కంచనపల్లి అలివేలు అంతిమయాత్రలో పాల్గొన్న స్వర్ణకార సంఘం సభ్యులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్‌కు చెందిన కంచనపల్లి అలివేలు అంతిమ యాత్రలో పలువురు స్వర్ణకార సంఘం నాయకులు పాల్గొన్నారు. కంచనపల్లి బ్రహ్మం భార్య అలివేలు మృతి పట్ల పలువు సంతాపం ప్రకటించారు. మాల్ స్వర్ణకార సంఘం సభ్యులు, వ్యాపారస్తులు, బ్రహ్మం బంధువులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గణపయ్య నవరాత్రి ఉత్సవాలు



చింతపల్లి, మేజర్ న్యూస్ : చింతపల్లి మండల వ్యాప్తంగా మూడవరోజు గణపతికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మాల్ వి.టి.నగర్ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పద్మ శేఖర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చైర్మన్ ఊరే లక్ష్మణ్ కమిటీ సభ్యులు పాల్గొ న్నారు. మాల్, వీటి.నగర్‌లోని లైఫ్ స్టైల్ హాస్పిటల్‌లో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డాక్టర్ ప్రభాకర్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు ఉన్నారు గోడకొండ్ల, మాల్, వీటి.నగర్ మణికంఠ యూత్ అసోయేషన్ ఆధ్వర్యంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలేపల్లి రాంనగర్‌లోని రామాలయంలో ఏర్పాటు చేసిన గణపతికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతపల్లి మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి దేవాలయంలో ఏర్పాటు చేసిన గణపతికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి మాస భాస్కర్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాస భాస్కర్ దంపతులు, వ్యాపారస్తులు ఉన్నారు. గొల్లపల్లి ఆంజనేయస్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన గణపతికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సొంత నిధులతో రోడ్డును బాగు చేయించిన మాజీ సర్పంచ్ జితేందర్ రెడ్డి

### హర్షం వ్యక్తం చేసిన తీదేడు గ్రామస్తులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : తీదేడు గేటు దగ్గర నుండి తేదేడు గ్రామ వరకు ఉన్న బీటీ రోడ్డుకు అక్కడక్కడ గుంతలు ఏర్పడ్డాయి. గ్రామస్తులు, వాహనదారులు ఇబ్బంది పడుతుండడం చూసి మాజీ సర్పంచ్ కాగిత జితేందర్ రెడ్డి తన సొంత నిధులతో గుంతలలో మట్టిని పోయించి రోడ్డును లెవలింగ్ చేయించారు. తేదేడు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చింతపల్లి మండలంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు ప్రతి గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందాలని వారు అన్నారు.

## అటకెక్కిన సీఎం బ్రేక్ ఫాస్ట్

### నల్గొండ జిల్లాలో నిలిచిన రాగి జావా పథకం

### ఆకలితో అలమటిస్తున్న చిన్నారులు



శాలిగౌరారం మేజర్ న్యూస్‌: పేద విద్యార్థులో పౌష్టికాహారం, రక్తహీనత లోపంతో మానసిక, శారీరక ఎదుగుదల సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు కేసీఆర్ తెచ్చిన పథకాలు ఒక్కోక్కటిగా అటకెక్కడంతో విద్యార్థులు ఆకలితో అలమటించే దుస్తితి కనిపిస్తుంది. జిల్లాలోని కొన్ని గ్రామీణ ప్రాంతాల నుంచి పాఠశాలలకు వచ్చే విద్యార్థులు ఉదయం ఎలాంటి ఆహారం తీసుకోకుండానే వస్తుంటారు. అలాంటి వారిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రార్థన అయ్యాక ఇంటర్వెల్ బ్రే క్‌కి ముందు రాగి జావాను ఆందించేవారు. వారంలో మూడు రోజుల పాటు విద్యార్థులకు గుడ్డును, సోమ, బుధ, శుక్ర వారం అందిస్తుండగా, మంగళ, గురు, శనివారంల్లో రాగిజావా ఇస్తారు. రాగి జావాలో 8 శాతం ప్రోటిన్, 70 శాతం పిండి పదార్థాలు, 20 శాతం పీచు, 2 శాతం మినరల్స్ ఉండగా క్యాల్షియంతో చిన్నారులు ఆరోగ్యంగా ఎదిగే అవకాశం ఉంది. బెల్లం రాగుల్లో ఐరన్ శాతం ఎక్కువగా ఉండడం వల్ల బాలికల్లో రక్తహీనతను సైతం అధిగమించవచ్చని, ప్రతి విద్యార్థికి 10 గ్రాముల జావా, 10 గ్రాముల బెల్లం ఇచ్చేవారు. డిసెంబర్‌లో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అల్పాహారం కోసం నిధులు లేకపోవడంతో కార్యక్రమం నిలిచిపోయింది.

## మీ సేవలో ఓపెన్‌కాని సదరం దరఖాస్తుల లాగిన్

రాజాపేట మేజర్ న్యూస్‌: సెప్టెంబర్ మాసంలో వికలాంగుల సర్టిఫికేట్ కోసం సదరం దరఖాస్తు లాటిన్ మీ సేవలో సోమవారం ఓపెన్ కాలేదు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా వెలువడిన ఉత్తర్వుల ప్రకారం 9వ తేది ప్రత్యేక అవసరాలు గలవారు దరఖాస్తు చేసుకోవాలని రెండు రోజుల ముందు విడుదల చేయగా, సోమవారం ఉదయం మీసేవ కేంద్రాల వద్ద వచ్చిన వారికి నిరాశ ఎదురయింది. దరఖాస్తు చేసుకునే లాగిన్ ఓపెన్ కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందించలేదు.

# ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : ప్రజాకవి కాళోజీ జయంతి పురస్కరించుకొని సోమ వారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట, తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ రాహత్ ఖానం మాట్లాడుతూ కాళోజీ సమాజం కోసం ఎంతో పరితపించాడని, ఆయన ప్రజా సమస్యల పట్ల స్పందిస్తూ ప్రజల గొడవను తన గొడవగా చేసుకొని నా గొడవ పేరుతో కవిత్వం రాశాడని, ఆమె అన్నారు. కాళోజీ సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ప్రముఖ సాహితీవేత్తకు కాళోజీ పురస్కారం ఇవ్వడం జరుగుతుందని, ఈ సంవత్సరం డాక్టర్ నలిమెల భాస్కర్ కు ఇవ్వడం ఎంతో సంతోషమని, ఆమె అన్నారు. తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ బడి పలుకుల భాష కాదు పలుకుబడుల భాష కావాలని పరి తపించిన వ్యక్తి కాళోజీ యని, ఆధిపత్య ధోరణిని వ్యతిరేకించిన ధిక్కారస్వరం కాళో జీ అని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ పి. వెంకటేశ్వర రావు, డాక్టర్ లక్ష్మీ నీలిమ, డాక్టర్ జెసి బాబు, డాక్టర్ జి.సునిత, ఎం. అనిత, డాక్టర్ రత్న మంజుల, డాక్టర్ సి.హెచ్.వెంకట్ గౌడ్, డి.కిషన్, డాక్టర్ పి.బ్రహ్మం, డాక్టర్ ఎం.రవీందర్, డాక్టర్ ఆర్. శ్రీనివాస్ తదితర అధ్యాపకులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో కాళోజీ జయంతి, తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భూక్యా యాకుబ్ నాయక్ కాళోజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

***యాదగిరిగుట్ట :*** ప్రజా కవి, పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణ రావు



జయంతి సందర్భంగా శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌తో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా నివాళులు అర్పించారు. అసెంబ్లీలో కాళోజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తెలంగాణ భాష, సాహిత్యానికి కాళోజీ చేసిన సేవలను స్మరించుకున్నారు.

***తుంగతుర్తి :*** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మహా కవి కాళోజి నారాయణ



రావు జయంతి సందర్భంగా తుంగతుర్తి బి ఆర్ఎస్ నాయకులు పార్టీ కార్యాలయం లో వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య,, జిల్లా నాయకులు గుండా గాని రాములుగౌడ్, టిఆర్ఎస్వి నియోజకవర్గం అధ్యక్షులు గునిగంటి సంతోష్, తడకమళ్ల రవికుమార్, బొంకూరి మల్లేష్, కొండగడుపుల వెంకటేష్, బొంకూరి మల్లిఖార్జున్, బొజ్జ సాయికిరణ్, వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.

***నల్గొండ టౌన్ :*** ప్రజాస్వామ్యం పై నమ్మకం పెరిగేలా తీర్పు ఉంది. ప్రజాకోర్టు లోకూడా ద్రోహులకు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు.. వారిపై అనర్హత వేటు పడటం ఖాయం. ఉప ఎన్నికలు రావడం ఖాయం.. అక్కడ బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం. ఇక హైడ్రా పేరుతో రేవంత్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతిస్తున్నడు. హైదరాబాద్ అంటేనే భయపడేలా చేసిండు. చట్టప్రకారం కాకుండా అడ్డగోలుగా బొల్డోజర్లులతో రాజకీయాలు చేస్తుండు.. రాజకీయ కక్ష సాధింపు చేస్తూ హైడ్రామా అడుతున్నాడు. రేవంత్ చర్యలు రాజ్యాంగ వ్యతిరేకంగా ఉన్నయ్.. అసలు చెరువులు ఎన్ని,, వాటి హద్దులు ఎన్ని అని నిర్ణయం జరగాలి.. పేదలకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దు..బడా బడా బాబుల విషయం లో ఒకలా, పేదల విషయంలో ఒకలా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది. ఇంకా ఈ కార్యక్రమంలో.. రాష్ట్ర కల్లు గీతా..కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్... మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు చీర పంకజ్ యాదవ్,బొర్ర సుధాకర్, మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, కంచనపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీపీ కరీం పాషా, పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, నల్గొండ మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ మరగోని గణేష్, కో ఆప్షన్ సభ్యులు కొండూరు సత్యనారాయణ జమాల్ ఖాద్రి, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి,రంజిత్,నాయకులు.. మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి, మాది జెడ్పి కోఆప్షన్ సభ్యులు.. జాన్ శాస్త్రి, సయ్యద్ జాఫర్, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, ఊట్కూరు సందీప్ రెడ్డి, పెరిక యాదయ్య, బొజ్జ వెంకన్న, జి.జంగయ్య, కందుల లక్ష్మయ్య, వనపర్తి నాగేశ్వరరావు, మాతంగి అమర్, వీరమల్ల భాస్కర్, పూజర్ల రాజు, అవినాష్ పాల్గొన్నారు.

***నూతనకల్ :*** నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని



అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా కవి కాళోజి 110వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జ్ నకిరేకంటి చిరంజీవి సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు జూలూరు మమతలు హాజరై మాట్లాడుతూ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు కాళోజి జయంతి వేడుకలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఒక్క సిరా చుక్క లక్ష మెదడుల కలయిక అన్న కాలోజి సమాజ గొడవలన్నీటిని తన గొడవగా భావించి నా గొడవను రచించి, నాడు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతం చేసి, నైజాము సర్కారును ఎదిరించి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు కృషిచేసిన మహోన్నతమైన నాయకుడు కాళోజి అని కొనియాడారు. కాలోజిని ఆదర్శంగా తీసుకొని నిరుద్యోగ కళాకారులు కాంగ్రెస్ ప్రభుత్వంలో సంస్కృతిక సారథి ఉద్యోగాలు కల్పించేంతవరకు ఐక్యంగా ఉండాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు ఆకారపు ఉపేందర్, పాముల కృష్ణయ్య, సారగుండ్ల శ్రీను, ఇరుగు వెంకన్న, సూరారపు మహేష్, పాల్వాయి అజయ్, పాల్వాయి ఉపేందర్, మొండి కత్తి పరశురాములు, రమణ, మహేష్, మానస, శ్రీహరి, ప్రవీణ్ యశ్వంత్ ప్రవీణ్, పరుశురాములు పాల్గొన్నారు.

***భువనగిరి :*** పురపాలక సంఘం కార్యలయంలో సోమవారం కాళోజి నారాయణ



రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కాళోజి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పిం చారు. అనంతరం మాటలాడుతు తెలంగాణ కోసం ఎంతగానో కృషి చేసారని తెల్పారు. తెలుగు భాష దినోత్సవంను వారి జయంతి రోజున జరుపుకుటంన్నామని తెల్పారు. ఈ కార్యక్రమములో కమీషనర్ రామాంజుల రెడ్డి,అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.

***నాగార్జునసాగర్ :*** నాగార్జునసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు కాలోజి




నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డి. రాజశేఖర్ కాళోజి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. తెలంగాణ భాషా ఉద్యమానికి కాళోజి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. కాళోజి సేవలకు గుర్తుగా ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఆయన పెరు పెట్టుకున్నారని గుర్తు చేశారు. విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు చింతపల్లి వెంకటయ్య, ప్రసన్న లక్ష్మీ, గోపాలకృష్ణ, జనార్దన్, రవీందర్ నాయక్, మహేశ్వర్, రజబ్ అలీ, బంగారు ఉపేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

***నడిగూడెం :*** ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను నడిగూడెం



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భం గా కాళోజి చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ విజయ నాయక్ పూలమాలలేచి నివా ళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

***ఎంపిడిఓ కార్యాలయంలో..*** మండల కేంద్రం లోని ఎంపిడిఓ కార్యాలయం లో ప్రజా కవి కాళోజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసంధర్భంగా ఎంపిడిఓ ఇమాం కాళోజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది పాల్గొన్నారు.

***గుండాల :*** తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వని, ప్రముఖ స్వతంత్ర్య సమరయోధుడు,



ప్రజాకవి, పద్మవిభూషణ్, స్వర్గీయ కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా గుండాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో మండల ప్రత్యేక అధికారి సామ్యూల్ ఎంపిడీవో దేవిక రాష్ట్ర ఆజ్ కమిటీ మెంబర్ ఎండి షర్ఫుద్దీన్ ప్రభాకర్ రెడ్డి దేవేందర్ అల్గ్రా డైరెక్టర్ ఇమ్మడి దశరథ, అనపర్తి యాదగిరి ఎల్కటి ప్రశాంత్ దేనబోయిన ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

***మిర్యాలగూడ టౌన్ :*** సోమవారం నాడు మిర్యాలగూడ పట్టణ బిఆర్ఎస్ కార్యాల




యంలో టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడు కలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ఎన్ డి షోయబ్ మాట్లాడుతూ తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజల మనిషి, తన కవిత్వంతో రాష్ట్ర ఆకాంక్షను కదిలించిన మహనీయుడు కాలోజి అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఎండి షోయబ్, నియోజకవర్గ అధ్యక్షులు జి. మహేష్, పి. శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ రవి నాయక్, మహేష్ నాయుడు, కిరణ్, దేవకి సాయి, బిమ్లా నాయక్, విష్ణు, ఫయాజ్, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

***మోత్కూర్ :*** బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మోత్కూర్ పట్టణంలోని శ్రీకాంత్ చారి చౌరస్తా వద్ద సోమవారం కాళోజి నారాయణ రావు జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు.ముందుగా అయన చిత్ర పటానికి పూలయాలు వేసి నివాళ్ళు అర్పించారు.ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్,నాయకులు కలిమెళ్ళ నర్సయ్య,బుంగ నవీన్,లెంకట వేణు,గుంటి సంజీవ తదితరులు పాల్గోన్నారు.



సూర్య



### ప్రజలను సొంత బిడ్డల్లా చూసుకుంటున్న

# అమ్మ, నాన్నల పై నిందలు వేస్తే సహించం



కోదాడ, మేజర్‌న్యూస్ : వరద బాధితులకు ముంపు గ్రామాల ప్రజలకు ఏ ఆపద వచ్చినా మేమున్నామంటూ భరోసా కలిపిస్తూ గత పది రోజులుగా తిరుగుతున్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి అమ్మల పై మాజీ ఎమ్మెల్యే బొల్లం చేసిన ఆరోపణలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉత్తం పద్మావతిమ్మల పైఆరోపణలు చేస్తే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌ను కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. వరద ప్రాంతాలకు గురైన గ్రామాలను, ప్రజలను పరామర్శించి వరద నష్టాన్ని అధికారుల చేత అంచనా ఏయించి ప్రజలను ఆదుకునేందుకు నష్టం కోసం ప్రభుత్వం వద్దకు వెళ్లిన పద్మావతమ్మను అనే అర్హత మల్లయ్య యాదవ్ కు లేదని అన్నారు. ఉత్తమ్, పద్మావతమ్మలు గెలిచిన 8 నెలల్లోని 800 కోట్ల నిధులు తెచ్చారని, ఐదు సంవత్సరాలలో 50 శాతం నిధులు కూడా తేని మల్లయ్య యాదవ్‌కు అభివృద్ధి ప్రదాతలను విమర్శించే అర్హత లేదన్నారు. వరదలతో మృతి చెందిన కుటుంబాలకు మూడు రోజుల్లోనే 5 లక్షల చొప్పున పరిహారాన్ని ఇప్పిచ్చిన ఘనత మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతమ్మలదని అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలను ఆదుకోకుండా ఇంట్లో కూర్చొని ప్రకటన వేయటం మానుకోవాలి అన్నారు. లేకపోతే ఖమ్మంలో బారాస నాయకులకు పట్టిన గతే కోదాడలో పడుతుందని హెచ్చరించారు. ప్రజా ప్రతినిధిగా నువ్వు పనికిరావు అని 60 వేల మెజార్టీతో అమ్మను ప్రజలు గెలిపించుకున్నారని అన్నారు. నువ్వు ఎమ్మెల్యేగా ఉన్న ఐదు సంవత్సరాలలో ప్రజాప్రతి నిధులందరినీ ఉత్సవ విగ్రహాలుగా మార్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. మా నాయకులు, ప్రజా ప్రతినిధులు అధికారులు నిద్రాహారాలు మాని సహాయక చర్యలో నిమగ్నం అయ్యారని మా నాయకులను చూసి బొల్లం నేర్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు గంధం యాదగిరి, వంటి పులి శ్రీను, వెంకట్, ఖదీర్ పాషా, చందు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఎన్నారై బృందం చేయూత



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండలంలోని తొగరాయి కూచిపూడి గ్రామాలలో వరదపుతో దెబ్బతిన్న ప్రజలకు నల్గొండ ఆర్గ్ ఎన్నారై బృందం, గ్రీన్ క్లబ్ సూర్యాపేట వారి సహకారంతో రెండు గ్రామాల్లో కలిపి 200 మంది నిర్భాగ్యులకు నిత్యవసర సరుకులు, బియ్యము, దుప్పట్లను సోమవారం ఆ సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, శాంతి కుమార్, సురేష్ గుప్త, సూర్యాపేట గ్రీన్ క్లబ్ సభ్యులు తోట కిరణ్, నరేంద్ర కుమార్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి గ్రామంలో శెట్టి సురేష్, తొగర్రాయి శ్రీ వివేకానంద యువజన సంఘం కార్యకర్తలు నందుల లక్ష్మీ నరసింహ శాస్త్రి, తుమ్మల వెంకన్న, మామిడి కాశయ్య, కార్తీక్, వినయ్, విశ్రాంత ఉపాధ్యాయులు జానకిరెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరద సాయం పై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ ఎమ్మెల్యే పద్మావతమ్మ క్యాంప్ కార్యాలయంలో సోమవారం వరద సహాయక కార్యక్రమాలపై రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, కోదాడ కౌన్సిలర్స్, వార్డు ఇంచార్జీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వపరంగా త్వరలోనే నష్టపరిహారం వస్తుందని అందరు మీ ఆదుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. వరద బాధితులు ఎంపికలో అధికారులు యువక్ష లేకుండా ఎంపిక చేయాలన్నారు. ఒక బాధ్యుడికి అన్యాయం జరగవద్దన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు కౌన్సిలర్లు నియోజకవర్గ పరిధిలోని అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని బృందావన్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ సెంటర్ నిర్వాహకులు మురళీకృష్ణ తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకాన్ని అర్హత గల వారు అప్లై చేసుకునే వారు, చేసుకున్న వాళ్లు ట్రైనింగ్ సెంటర్లు సంప్రదించాలని వారు తెలిపారు. మా సెంటర్లలో కార్పెంటర్స్, మలాకర్, స్కిల్ వార్ గలవారికి ట్రైనింగ్ కల్పిస్తున్నట్లు తెలిపారు ప్రస్తుతం ట్రైనింగ్ సెంటర్లు స్టార్ట్ అయినయని ట్రైనింగ్ సెంటర్‌ను కోర్టు ఎదురుగా భవనంలో ఏర్పాటు చేశామని వారన్నారు. అదేవిధంగా స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ మాతంగి శైలజ పాల్గొని మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన పథకాన్ని తెలంగాణ మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 868886494 కార్యక్రమంలో రేణుక జి.సతీష్ స్రవంతి తదితర ట్రైనింగ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

### కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో

# విఘ్నేశ్వరుడికి తహసిల్దార్ ప్రత్యేక పూజలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలో కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మట్టి గణనాథునుని ఏర్పాటు చేశారు. సోమవారం ఆ మట్టి గణనాధుడికి మండల తహసీల్దార్ ఎం.నరేందర్, డిప్యూటీ తహసీల్దార్ నెలపట్ల నరేష్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కుమ్మరి శాలివాహన సంఘం సభ్యులు తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్‌లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ బొడ్డుపల్లి అశోక్, యసరాణి శ్రీను,యాసరాణి దినేష్, యాసరాణి వంశి క్రిష్ణ, యాసరాని రవి, దొమ్మటి గణేష్,సిద్దు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పద్మావతమ్మ పరామర్శ



కోదాడ, మేజర్‌న్యూస్ : అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన కోదాడ మాజీ జెడ్పిటిసి మందలపు కృష్ణకుమారి కుటుంబాన్ని సోమవారం ఎమ్మెల్యే పద్మావతమ్మ పరామర్శించారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి చిత్రపటానికి నివాళులర్పించారు. వ్యక్తిగతంగా మంత్రి ఉత్తం నేను వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు కోట సావిత్రమ్మ దశదిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొనిఅమ్మకు నివాళులర్పించారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వరద బాధితుల కోసం ప్రతి ఒక్కరు చేయూత నివ్వాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : వరద ప్రభావంతో నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ చేయూత ఇవ్వాలని ఎమ్మెల్యే పద్మావతమ్మ కోరారు. వరద బాధితుల కోసం మేక న్యాయవాది మేకల వెంకట్రావు ఆధ్వర్యంలో ఆయన మిత్రమండలి సహకారంతో సేకరించిన దుస్తులను సోమవారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మమ్మకు అందజేశారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులు నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : బెల్ట్ షాపులు నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు అన్నారు. సోమవారం మునుగోడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఒకటవ వార్డ్ నుండి బెల్ట్ షాప్‌లు వద్దు అభివృద్ధి ముద్దు అంటూ కాంగ్రెస్ నాయకులతో కలిసి పట్టణంలో బారి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించకూడదని అన్నారు. బెల్ట్ షాప్‌ల ద్వారా ఎవరైనా మద్యం అమ్మితే సమాచారం ఇవ్వాలన్నారు. ఎంఎల్ఏ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఎంఎల్ఏ ఆదేశాలను తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు. బెల్ట్ షాప్ యజమానులకు, ప్రజలకి అవగాహన నిర్వహించారు. త్వరలో గ్రామ గ్రామాన అభివృద్ధి కోసం గ్రామ అభివృద్ధి కమిటీలు వేస్తామని తెలిపారు. అందుకు ప్రతి గ్రామంలో కార్యకర్తలు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి,మాజీ సర్పంచ్‌లు పందుల నరసింహ, జాల వెంకటేశ్వర్లు, మీర్యాల మధుకర్,పాలకూరి యాదయ్య, పందుల భాస్కర్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, జిట్టగొని యాదగిరి, పాల్వాయి జితేందర్ రెడ్డి,ముచ్చపోతుల నర్సింహ, బండారు మల్లేష్, ముచ్చపోతుల శ్రీనివాస్,సాగర్ల లింగస్వామి, పాలకూరి మహేష్, పందుల సంపత్, దుబ్బ ప్రభాకర్,కర్నాటి రాంబాబు, జిట్టగొని సైదులు, తదితరులు పాల్గొన్నారు.



### బి.సి.కులగనను
### వెంటనే ప్రారంభం చేయాలని
# వినాయకున్ని మొక్కిన కట్టేకోల్ దీపేందర్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ అన్నారు. సోమవారం గాంధీనగర్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో గణపతికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్రంలో తక్షణమే కులగణన జరిగే విధంగా ఆశీర్వదించాలని వేడుకున్నారు. అనంతరం ఉత్సవ సమితి సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ సమగ్ర కులగణన చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచడానికి గత 8 నెలలుగా రాష్ట్రంలో వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తూ కులగణన పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కులగణనపై అఖిలపక్ష పార్టీలు, వివిధ ప్రజా స్వామిక సంఘాలు, ఉద్యమ సంఘాలు ముక్తకంఠంతో కులగణనను చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంబించడం చాలా దారుణమన్నారు. బీసీ కులగణన చేయకుండా బీసీ రిజర్వేషన్లను తగ్గించి బీసీల వ్యతిరేకతతో కేసీఆర్ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూశాడని కెసిఆర్ బాటలోనే మేము కూడా నడుస్తామని కాంగ్రెస్ అనుకుంటే బీసీల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. బీసీ కులగణనపై కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ నాయకులు స్పందించాలని లేకుంటే వాళ్ళ ఇండ్లను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఒకవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కులగణనన నిర్వహించి బీసీలకు జనాభా ప్రకారం వాటా దక్కాలని మాట్లాడుతుంటే ఆయన బొమ్మతో గెలిచిన ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణనపై మీన మేషాలు లెక్కబెడుతుందన్నారు. రాష్ట్రంలో కులగణనను చేయకుండా దేశ స్థాయిలో రాహుల్ గాంధీ ప్రతిష్టకు బంగం కలిగే విధంగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. ఈ పూజా కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యలిజాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు విశ్వనాధుల శివకుమార్, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, యువజన సంఘం నాయకులు కోట రమణ, వీరమల్ల ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన గుండాల సత్యనారాయణ ఇటివల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతనితో పాటు కలిసి చదువుకున్న గ్రామంలోని జడ్.పీ.యచ్.యస్ 2006 – 07 (యస్.యస్.సి) బ్యాచ్ పూర్వ విద్యార్థులు కలిసి సోమవారం వారి కుటుంబానికి, పిల్లల విద్యాభ్యాసం కొరకు 45,600 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో వారి పిల్లల చదువుల కొరకు ఎల్లవేళలా అందుబాటులో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కన్నెబోయిన లింగస్వామి, కోట పరమేష్, అంకిరెడ్డి ఉపేందర్, పోలగోనీ జాని, మిరియాల చంద్రమౌళి, వేముల స్వామి, సుధాకర్ తేడ్ల మధు, గూడపూరి రాజులతో పాటు సామాజిక కార్యకర్త వేముల సైదులు పాల్గొన్నారు.

### తెలంగాణ పీసీసీ అధ్యక్షులుగా
# బోమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణటిపిసిసి అధ్యక్షునిగా బోమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తాటి పాముల శేఖర్ గౌడ్ నాయకులు, హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నయాని, ఆయన అన్నారు. టిపిసిసి అధ్యక్షులుగా బోమ్మమహేష్ గౌడ్‌ను నియమించినందుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, శేఖర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ శుభాకాంక్షలు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : బీసి కమీషన్ చైర్మన్‌గా నియమితులైన గోపిశెట్టి నిరంజన్‌ను, బీసీ కమిషన్ సభ్యులు రాపోలు. జైప్రకాష్‌ను టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్, రామన్నపేట మాజీ ఎంపిటిసి సభ్యులు ఎండి రెహన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఈనెల 27న నిర్వహించే ఆత్మీయ ఘన సన్మాన సభను విజయవంతం చేయాలి

వలిగొండ, మేజర్‌న్యూస్ : ఈనెల 27న సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆరవ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఉద్యమకారులకు ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమం ఉన్నందున ఉద్యమకారులందరూ సన్మాన కార్యక్రమానికి వందలాదిగా వచ్చి విజయవంతం చేయవలసిందిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ పిలుపునిచ్చారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అలాగే 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాలు ఇంటి స్థలంతో పాటు మిగతా రాయితీలు కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ కోదండరాం. తదితరులు హాజరవుతారని ఆయన తెలిపారు ఈ సమావేశంలో వలిగొండ మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్, శీలం స్వామి జోగు అంజయ్య గంధమల్ల మల్లమ్మ. మంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులను, నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

నూతనకల్, మేజర్‌న్యూస్ : శాంతి, సామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని, సోదరభావంతో అందరూ కలిసి మెలిసి ఉత్సవాలను జరుపుకోవాలని తుంగతుర్తి సీఐ శ్రీనివాస్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో పోలీస్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహణ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ఠమైన పోలీసు భద్రత ఉంటుందని,ఉత్సవాలు భక్తి భావంతో జరుపుకోవాలని, మండపాల వద్ద కమిటీ సభ్యులు అందుబాటులో ఉండి ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని, ఒకవేళ ఏ సంఘటనలు జరిగిన అనుమతి అర్జీదారులు, ఉత్సవకమిటీ సభ్యులే బాధ్యత వహించాలన్నారు.డీ జే లకు, బాణా సంచా కాల్చడానికి ఎలాంటి అనుమతులు లేవని, తప్పకుండా ఈ నిబంధనలను పాటించాలని సూచించారు.సుప్రీంకోర్టు నిబంధన ప్రకారమే ఉత్సవాలను నిర్వహించుకోవాలని అన్నారు. ప్రతిరోజు రాత్రి 10 గంటల వరకే గణేష్ మండపాల వద్ద పూజా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా కార్యక్రమం నిర్వహించుకోవాలన్నారు. మతసామరాస్యాన్ని రెచ్చగొట్టే విధంగా ఎవరు కూడా ప్రవర్తించరాదని,శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే చట్ట పరమైన చర్య తీసుకుంటామన్నారు. నిమజ్జనం రోజున ఉదయం వేళలో నిమజ్జనా కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై మహేంద్రనాథ్,ఉత్సవ కమిటీ సభ్యులు, యువజన సంఘాల నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** గణేష్ నవరాత్రుల ఉత్సవాలను, నిమజ్జన యాత్రను కోదాడ నియోజకవర్గ ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని, అధికారులు సూచించిన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా ఉత్సవ కమిటీల వారు జాగ్రత్తలు తీసుకోవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతమ్మ సూచించారు. పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపము నందుసోమవారం సాయంత్రం నాలుగు గంటలకు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలోజరిగిన శాంతి సంఘ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సమావేశమునకు స్థానిక డిఎస్పి శ్రీధర్ రెడ్డి అధ్యక్షత వహించగా ఆర్డీవో సూర్యనారాయణ, కోదాడ ఇన్చార్జి తాసిల్దార్ సూరయ్య, కోదాడ పట్టణ సిఐ శ్రీ రాము, కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు యాద రమేష్, అధ్యక్షులు కనగాల నారాయణ, మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, క్రిస్టియన్ మత పెద్ద వి.యేసయ్య స్థానిక టిఆర్ఎస్ నాయకులు నయీమ్, టిడిపి నాయకులు జనపనేని కృష్ణారావు, కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ బొలిశెట్టి కృష్ణయ్య, ఆవోపా వైశ్య నాయకులు ఇడుకుళ్ళ చెన్నకేశవరావు, కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ సమితి ఆర్గనైజింగ్ సెక్రటరీ వంగవీటి శ్రీనివాస్ రావు, మున్సిపల్ డిఈ ఫైర్ ఆఫీసర్ ఎస్సై శ్రీనివాస్, వివిధ శాఖల సంబంధించిన అధికారులు, వివిధ యువజన సంఘాల నాయకులు గణేష్ మండపాల ఉత్సవ నిర్వాహకులుపాల్గొన్నారు.

# గుంతల మయమైన రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు
### కొలిశెట్టి యాదగిరిరావు

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని చిల్పకుంట్ల– సంగెం రహదారి గుంతల మయంగా మారి బురద తోటి కొట్టుమిట్టాడుతుందని సోమవారం రోడ్డుపై నిలబడి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోడ్డు శిథిలావస్థలకు చేరడంతో రాత్రివేళ ద్విచక్ర వాహనాలు ఆటోలు ప్రమాదానికి గురి అవుతున్నాయని అన్నారు.గత పాలకులు శిలాఫలకాలు వేసి చేతులు దులుపుకున్నారని పని జరగలేదని విమర్శించారు. కొత్తగా వచ్చిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ ప్రజల మౌలిక అవసరాలను తీర్చాలని స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ చొరవ తీసుకొని రోడ్డు మరమ్మతులను తక్షణమే చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, మండల నాయకులు బొజ్జ శ్రీను, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, కందాల కృష్ణారెడ్డి, సామ సురేందర్ రెడ్డి, జటంగి మహేష్, బత్తుల తిరుమలేశు, తొట్ల మహేషు, బండ గొర్ల మల్లయ్య, బాణాల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్క్సిస్టు మావోపాధ్యాయుడు కామ్రేడ్ మావో ఆశయాలను సాధిద్దాం

### సిపిఐ (ఎం -ఎల్) న్యూడెమోక్రసి

నూతనకల్, మేజర్‌న్యూస్ : మార్క్సిస్టు మావో ఉపాధ్యాయుడు కామ్రేడ్ మావో 48 వ వర్ధంతి వేడుకలను మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో అమరవీరుల స్థూపం వద్ద కామ్రేడ్ మావో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దింటి రంగారెడ్డి మాట్లాడుతూ ఆధునిక ప్రపంచ చరిత్రలో అత్యంత ప్రభావంతమైన వ్యక్తులలో మావో ఒకరని అన్నారు. చైనాలో భూస్వామ్య విధానాన్ని రద్దు చేయుటకు కామ్రేడ్ మావో నాయకత్వంలో సుదీర్ఘ సాయుధ పోరాటం జరిగిందని అన్నారు. చైనాలో విప్లవాన్ని విజయవంతం చేయడంలో సోవియట్ యూనియన్ సహాయం తీసుకున్నాడని, చైనాలో మావో నాయకత్వంలో లాంగ్ మార్చ్ చేసి చరిత్రలో నిల్చున్నారన్నారు. విప్లవం విజయవంతమైన తర్వాత కూడా సాంస్కృతిక విప్లవానికి పిలుపునిచ్చారు. పాత ఆచారాలు అలవాట్లు ఆలోచనలు సంస్కృతిలో తుది ముట్టించటానికి తీవ్ర కృషి చేశారు. చైనాలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చాక మావో ప్రపంచమంతట ఆయన ఆలోచనలు సుపరిచితం అని కొనియాడారు. మావో ఆలోచనలు ఆచరిస్తూ ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిల్పకుంట్ల గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య, చీమల సోమయ్య, ముండ్ల మల్లయ్య, యలమకంటి సత్తయ్య, పులుసు రాములు, కట్ట సేనారెడ్డి, యలమకంటి దినేష్, జటంగి శేఖర్, దశరథ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటంలో చింతలపాలెం ఒక చరిత్ర

### ఉస్తెల సృజన
### వారోత్సవాల కరపత్రం విడుదల

చింతలపాలెం మేజర్ న్యూస్ః సెప్టెంబర్ 11 నుండి ప్రారంభమయ్యే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన కోరారు. వారోత్సవాలను సెప్టెంబర్ 11 నుండి 17 వరకు నిర్వహించనున్నారని, 11వ తేదిన చింతలపాలెం మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్థూపం నుండి వారోత్సవాల జాతర ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చింతలపాలెం గ్రామానికి ప్రత్యేక చరిత్ర ఉందని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి 8 మంది అమరులైనారని, వారిని స్మరించుకుంటూ మండల కేంద్రంలో జరిగే తెలంగాణ సాయుధ వారోత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తెల నారాయణ రెడ్డి, మండల కార్యదర్శి చింతిరాల రవి, గ్రామ శాఖ కార్యదర్శి దొంగల అంకరాజు, సిపిఊ మండల నాయకులు చిత్తలూరి వీరబాబు, షేక్ జియాలుద్దీన్, భుక్యా రామారావు, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.